

ESTD : 1999

విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

# ఉమ్మడి నల్గొండ జిల్లా

మంగళవారం 02-06-2026

పేజీలు :08


## పేదోళ్ల ఆత్మగౌరవం ఇందిరమ్మ ఇల్లు

ఆత్మకూర్(ఎం) జూన్ 1(విజన్ ఆంధ్ర)



పోతిరెడ్డిపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య సహకారంతో పోతిరెడ్డిపల్లి గ్రామంలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగింది ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గ్రామ సర్పంచ్ నాగుల సత్యనారాయణ యాదవ్ ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం మక్తాల నరేష్ గౌడ్ మరియు చిట్టిరెడ్డి పద్మమ్మ వారి ఇందిరమ్మ ఇండ్లను గృహప్రవేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ మెట్టు లలిత భాస్కర్ రెడ్డి మరియు వార్డు మెంబర్లు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎడమ మోహన్ రెడ్డి ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ మహిళా సంఘాల లీడర్లు నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభుత్వ విప్ వేముల వీరేశం జన్మదిన వేడుకలు

చిట్యాల జూన్ 01 (విజన్ ఆంధ్ర);



వెలిమినేడు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో వెలిమినేడు గ్రామ ఉప సర్పంచ్ అంతటి స్వప్న సత్తయ్య గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి శ్రమిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బొంతల అంజిరెడ్డి, చీమల వీరేశం ,అంతటి పారిజాత నరసింహ గౌడ్,జనగాం మంగమ్మ సత్యనారాయణ, చింతకింది వెంకటేష్,అంశాల సత్యనారాయణ,మారగోని యాదయ్య,బైకని నాగరాజు, తాడికొండ సత్యనారాయణ,బద్ద మల్లేష్ గౌడ్,నాతి స్వామి, అంశాల శ్రవణ్ కుమార్,గోలి సురేష్, అంతటి రాజు,గోలి శంకరయ్య, నాతి బిక్షమయ్య,చింతకాయల శివకృష్ణ,వెల్డి సత్తిరెడ్డి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని శాసనసభ్యులు వేముల వీరేశానికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## "జల్ సంచయ్ జల్ భాగీదారి"లో నల్గొండ జిల్లాకు రాష్ట్రంలో రెండవ స్థానం

### కలెక్టర్ బి.చంద్రశేఖర్ అధికారులకు అభినందనలు

### జూన్1నుండి 5 వరకు"స్వచ్ఛ గావ్ సురక్ష జల్ వాయు" కార్యక్రమం

ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో, జూన్1 (విజన్ ఆంధ్ర)

"జల్ సంచయ్ జల్ భాగీదారి" కార్యక్రమంలో నల్గొండ జిల్లా రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలవడం పట్ల జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను అభినందించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం వివిధ అంశాలపై నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. "జల్ సంచయ్ జన్ భాగిదారి" కింద జిల్లాలో 1లక్ష50వేల పనులు నిర్వహించాలనిలక్ష్యంగా నిర్దేశించగా, 1,29,000 పనులను పూర్తి చేసి రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలిచామని తెలిపారు. ఇందుకు కృషి చేసిన జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి, సిబ్బంది,జిల్లా పంచాయతీ అధికారి,ఇతర అధికారులు,మండలాల ప్రత్యేక అధికారులను ఆయన అభినందించారు. అన్ని పథకాల అమలులో ఇదేవిధంగా అధికారులందరూ టీమ్‌వర్క్ చేసి జిల్లాను మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని కోరారు. ఈనెల1 నుండి 5 వరకు "స్వచ్ఛ గావ్ సురక్ష జల్ వాయు" కార్యక్రమాన్ని చేపడుతున్నామని, ఈ కార్యక్రమ విజయవంతానికి జిల్లా అధికారులందరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా"స్వచ్ఛ గావ్ సురక్ష జల్ వాయు"పై రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల1నుండి 12 వరకు పర్యావరణ వారోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. జూన్1పర్యావరణంపై అవగాహన,జూన్ 3 ప్రపంచ సైకిల్ దినోత్సవం,జూన్ 4 విద్యార్థులకు క్విజ్ కార్యక్రమాలు,జూన్





5 పర్యావరణ దినోత్సవం,జూన్ 6 ప్రకృతి కార్యక్రమాల నిర్వహణ,జూన్ 8 మౌలిక సౌకర్యాల కల్పన,జూన్ 9కమ్యూనిటీ పర్యావరణ కార్యక్రమాలు, జూన్ 10 గ్రాస్ రూట్ పర్యావరణ కార్యక్రమాలు,జూన్11జూ, వన్య ప్రాణులు వన దర్శిని కార్యక్రమం,జూన్12సమీక్ష. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు సంబంధించి నూతనంగా ప్రవేశపెట్టనున్న ఆరోగ్య కార్డులు, సర్వీస్ రిజిస్టర్ల ఆన్‌లైన్ అప్‌డేషన్‌కు సంబంధించి అన్ని శాఖల అధికారులు తక్షణమే ఐఎంఎఫ్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు.

**ప్రజావాణి-118 ఫిర్యాదులు..**

ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదులన్నీ జాప్యం లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సోమవారం రెవెన్యూ శాఖకు 43,ఇతర శాఖలకు 75 మొత్తం 118 ఫిర్యాదులు వచ్చాయి. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్,జెడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి,డిఆర్‌డిఓ శేఖర్ రెడ్డి, డిపిఓ ఎస్.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవంపై రూపొందించిన గోడపత్రికను, అలాగే సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై రూపొందించిన నూతన నియమాల గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

## ఇల్లులేని ప్రతి పేద కుటుంబానికి ఇల్లు నిర్మిస్తాం

### ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

నడిగూడెం, జూన్ 1 ( విజన్ ఆంధ్ర ):

నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి, సొంత ఇంటి కలను సాకారం చేస్తామని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం నడిగూడెం మండలం కాగిత రామ చంద్రపురం గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ఆమె పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. అర్హతలు కలిగిన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజ నాలు అందేలా కృషి చేయడం తన బాధ్యత అని తెలిపారు. రాష్ట్ర మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో కోదాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని చెప్పారు. ఇందిరమ్మ గృహాల పథకం ద్వారా విడతల వారీగా ప్రతి అర్హత కుటుంబానికి ఇల్లు మంజూరు చేసి నిర్మాణం పూర్తి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అనంతరం నూతన గృహ ఆవరణలో మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, సర్పంచులు చక్రాల పిచ్చయ్య, దున్నా శ్రీనివాస్, గోసుల రాజేష్, వేల్పుల సోమయ్య,



కంభంపాటి సరిత చైతన్య, పీఏసీఎస్ చైర్మన్ నాగిరెడ్డి సంధ్య లింగారెడ్డి, మాజీ జెడ్పీటీసీ బాణాల కవిత నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్, దేవబత్తిని రమేష్ ప్రసాద్, అరుగుబెల్లి చంద్రశేఖర్ రెడ్డి, రాముని విజయవర్ధన్ రెడ్డి, మొక్క బిక్షపతి, గడ్డం మల్లేష్ యాదవ్, ముదిరెడ్డి వెంకట్ రెడ్డి, పాతకోట్ల నాగేశ్వరరావు, ఎలుగూరి నాగరాజు, దున్నా లింగయ్య, గ్రామశాఖ అధ్యక్షులు గురువారెడ్డి, సోమగాని రవి, కాసాని శివలింగం, భారీ వెంకన్న, చేకూరి శివ, కాసాని శివకృష్ణ, మంచికంటి వెంకటరెడ్డి, బందారపు మల్లికార్జున్, తహసీల్దార్ సూరయ్య, ఎంపీడీవో మాల్సూర్ నాయక్, హౌసింగ్ అధికారులు జేఈ మూర్తి, లలిత, పీఆర్ డీఈ హర్ష, ఏఈ లావణ్య, పంచాయతీ కార్యదర్శి పృథ్వి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా విచారిస్తాం

ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో, జూన్1 (విజన్ ఆంధ్ర):



జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 46 మంది బాధితులు తమ సమస్యలు,భూ వివాదాలు, కుటుంబ కలహాలు, మోసాలు, ఇతర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను ఎస్పీకి అందజేశారు. ప్రతి ఫిర్యాదును ఎస్పీ స్వయంగా పరిశీలించి,సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి సమస్యలను త్వరితగతిన చట్టప్రకారం పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు న్యాయం జరిగేలా చట్టపరమైన చర్య లు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదుదారులతో మాట్లాడిన ఎస్పీ ,ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా ముందుకు రావాలని,ప్రతి ఫిర్యాదును పారదర్శకంగావిచారించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పెండింగ్ ఫిర్యాదులపరిష్కారంలో నిర్లక్ష్యంవహించకుండా అధికారులుబాధ్యతాయుతంగావ్యవహరించాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందించడమే జిల్లా పోలీస్ శాఖ లక్ష్యమని ఎస్పీ స్పష్టం చేశారు.

## సేంద్రియ వ్యవసాయంలో అద్భుతం

## 20 కేజీల భారీ లక్ష్మణ ఫలం రికార్డు!

**పెన్‌పహాడ్, జూన్ 1 ( విజన్ ఆంధ్ర ):**



రసాయన ఎరువులు లేని సేంద్రియ వ్యవసాయం ద్వారా ఓ రైతు సరికొత్త ప్రపంచ రికార్డుకు చేరువయ్యారు. సాధారణంగా ఒకటి లేదా రెండు కేజీల బరువు మాత్రమే పెరిగే లక్ష్మణ ఫలాన్ని ఏకంగా 20 కేజీల భారీ సైజులో పండించి వ్యవసాయ నిపుణులను సైతం ఆశ్చర్యపరిచారు .సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండల పరిధిలోని గాజులమల్కాపురం గ్రామానికి చెందిన బండి అనిల్ కుమార్ రెడ్డి వృత్తిరీత్యా ఉపాధ్యాయుడు . ఆయన తన సొంత భూమిలో రసాయన ఎరువులు, పురుగుమందులను పూర్తిగా పక్కనబెట్టి ప్రయోగాత్మకంగా సేంద్రియ వ్యవసాయాన్ని చేపట్టారు . మట్టి ఆరోగ్యాన్ని కాపాడుతూ ఆయన చేసిన కృషితో ఈ భారీ లక్ష్మణ ఫలం కాసింది.సహజసిద్ధమైన కంపోస్ట్, జీవామృతం, మల్చింగ్ పద్ధతులను ఉపయోగించడం వల్లే మొక్కలు బలంగా పెరిగి, ఈ స్థాయి పరిమాణంలో పండ్లు కాశాయని అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు . ఔషధ గుణాలు, క్యాన్సర్ నిరోధక లక్షణాలు ఉన్న లక్ష్మణ ఫలానికి మార్కెట్లో ఇప్పటికే మంచి డిమాండ్ ఉంది . ఇప్పుడు పూర్తి సేంద్రియ విధానంలో ఇంత పెద్ద పండు పండటంతో మార్కెట్లో దీనికి మరింత ఆదరణ లభించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు .తెలంగాణలోని తోటి రైతులకు ఆదర్శంగా నిలిచిన ఈ సాగు విధానం, ఎరువుల తయారీ గురించి తెలుసుకోవాలనుకునే వారు 9246588333 నంబరులో సంప్రదించవచ్చు.

## శాలిగౌరారంలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**శాలిగౌరారం, జూన్ 1 ( విజన్ ఆంధ్ర):**

ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మునుగోడు ఎమ్మెల్యే



కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని శాలిగౌరారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు ,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, యువజన నాయకులు,పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం

**బీబీనగర్, జూన్ 1 (విజన్ ఆంధ్ర)**



బీబీనగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన నూతన గృహప్రవేశ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీబీనగర్ సర్పంచ్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ స్వయంగా రిబ్బన్ కత్తిరించి గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలోని నిరుపేదలకు సొంత ఇల్లు ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి పంచాయితీ కార్యదర్శి జాకీర్ ఉప్పసర్పంచ్ గోలి నరసింహ రెడ్డి వార్డు సభ్యులు ఆకుల రాజ్యలక్ష్మి, రవీందర్ కాసుల వరలక్ష్మి మహేష్ గౌడ్, పంజాల ప్రవీణ్ గౌడ్, పాశం కవితా మహిపాల్, కట్ట వినోద్, సోమ శివ కుమార్, నెల్లుట్ల శ్రీశైలం, పిట్టల శ్యామల శ్రీనివాస్, బుర్రి సుదర్శన్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు రోడ్డ శ్రీనివాస్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఏఈఓ బాధ్యతల స్వీకరణ

**పెన్‌పహాడ్, జూన్ 1 (విజన్ ఆంధ్ర):**



చివ్వెంల మండలం నుండి బదిలీపై వచ్చిన నూతన వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓ) సోమవారం పెన్‌పహాడ్ మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో అనిల్ కుమార్ సమక్షంలో అధికారికంగా విధుల్లో చేరారు. బదిలీపై వచ్చిన వారిలో కల్లెం వెంకటరెడ్డి పెన్‌పహాడ్ క్లస్టర్ పరిధిలోని గ్రామాలకు, అలాగే టి. ప్రియాంక దూపహాడ్ క్లస్టర్ పరిధిలోని గ్రామాలకు ఏఈఓలుగా బాధ్యతలు స్వీకరిస్తూ తమ నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా నూతన ఏఈఓలు మాట్లాడుతూ.. వానా కాలం సీజన్ ప్రారంభంలో బాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. తమకు కేటాయించిన క్లస్టర్ల పరిధిలోని గ్రామాల్లో రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ విత్తనాలు, ఎరువుల పంపిణీ సజావుగా సాగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఆధునిక సాగు పద్ధతులు, ప్రభుత్వ పథకాలను గ్రామస్థాయి రైతులకు చేరువ చేస్తూ మండల వ్యవసాయాభివృద్ధికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. నూతనంగా విధుల్లో చేరిన ఏఈఓలను ఏవో అనిల్ కుమార్ అభినందిస్తూ, గ్రామాల్లోని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉత్తమ సేవలు అందించాలని సూచించారు.

## బీఆర్ఎస్ అబద్ధపు ప్రచారాలను ప్రజలు నమ్మొద్దు

**తుంగతుర్తి, జూన్ 1 ( విజన్ ఆంధ్ర)**



రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మిలిటెంట్ రాజకీయాలు చేస్తూ ప్రజా ప్రభుత్వం పై అసత్య ప్రచారాలు నిర్వహిస్తోందని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ చింతకుంట్ల వెంకన్న విమర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశంతో బీఆర్ ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తు న్నారని ఆయన పేర్కొన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయం గా రైతుల మోటార్లకు విద్యుత్ మీటర్లు బిగించబోమని, అలా చేస్తే ప్రజల వద్ద ఓట్లు అడగమని స్పష్టంగా ప్రకటించినప్పటికీ బీఆర్ఎస్ నాయకులు అదే అంశం పై దుష్ప్రచారం కొనసాగిస్తున్నారని వెంకన్న అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పని, మడమ తిప్పని ప్రభుత్వమని పేర్కొన్న ఆయన, రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కటిగా ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతోందన్నారు. ముఖ్యంగా ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ ను వేగవంతం చేసేందుకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కు మార్ రెడ్డినిరంతరం కలెక్టర్లు, లారీ యజమానులు, మిల్లర్లతో సమన్వయం చేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు.అదేవిధంగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు కూడా రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని వెంకన్న పేర్కొన్నారు. ఐకేపీ కేంద్రాల్లో నిల్వ ఉన్న ప్రతి వడ్ల గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, వారం రోజుల్లో కొనుగోలు ప్రక్రియ పూర్తవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## వరి నారుతో తెలంగాణ దినోత్సవ వేడుకలు

**భువనగిరి, మే 1(విజన్ ఆంధ్ర):**



భువనగిరి మండల పరిధిలోని చందుపట్ల గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో జూన్ రెండవ తేదీన జరుపుకునే "తెలంగాణ ఫార్మేషన్ డే"వేడుకల సందర్భంగా వారి నారుతో అంగన్వాడి టీచర్ భాగ్య ఆధ్వర్యంలో అంగన్వాడి పిల్లల చేత తయారు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గ్రామానికి చెందిన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు హర్షం వెలబుచ్చినారు.

## భక్తి శ్రద్ధలతో గంగమ్మ తల్లి జాతర

**చిలుకూర్, జూన్ 1 (విజన్ ఆంధ్ర )**



చిలుకూరు మండల కేంద్రంలో యాదవుల ఆరాధ్య దైవం గంగమ్మ తల్లి జాతరను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ సోదరులు ఆటపాటలతో ముత్యాలతో గ్రామ వీధుల గుండా బోనాలను ఊరేగింపుగా ఊరు బయట ఉన్న అమ్మవారి ఆలయానికి తీసుకువచ్చి ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ జాతరలో కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతికి సాంప్రదాయాలు నిలయాలని అనాదిగా వస్తున్న సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని అన్నారు. గంగమ్మ తల్లి చలువతో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో జీవించాలని కోరారు.

## మత్స్య సహకార సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**వలిగొండ, జూన్ 1 (విజన్ ఆంధ్ర )**



వలిగొండ మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో మత్స్య సహకార సంఘం ఎన్నికల అధికారి అసిస్టెంట్ రిజిస్ట్రార్ వి అశోక్ కుమార్ అధ్యక్షతన సోమవారం ప్రొద్దుటూరు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు నూతన కమిటీ అధ్యక్షుడిగా దాసబోయిన రాజు ఎన్నిక కాగా ఉపాధ్యక్షుడిగా పెద్దబోయిన సత్తయ్య కార్యదర్శిగా పెద్దబోయిన వెంకటేశం కార్యవర్గ సభ్యులుగా బుంగమట్ల నరసింహ తాళ్ల సత్తయ్య బోళ్ల శేఖర్ పెద్దబోయిన అభిరామ్ పెద్ద బోయిన హరిలను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు రాజు మాటాడుతూ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు సభ్యులు పాల్గొన్నారు.

## మెప్మా లో ఉన్న అధికారులను విచారించాలి

**భువనగిరి, మే 1 (విజన్ ఆంధ్ర):**



వెప్మాలో జరిగిన అవకతవకలపై అధికారుల పైన కూడా విచారణ జరిపించాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు భువనగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాసరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు కి వివిధ పత్రం ఇచ్చి మాట్లాడుతూ గత కొన్ని నెలల క్రితం మెప్మాలో జరిగిన అవినీతిపై విచారణ జరపాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది అని,దానికి గాను మళ్లీ ఒకసారి కలిసి జరిగిన అవినీతిలో కొద్దిమంది ఆర్పీలను మాత్రమే ఎంక్వయిరీ చేశారు, కానీ వారితోపాటు మెప్మా లో ఉన్న అధికారులను కూడా విచారించి వారేదోషులైతే వారిపై కూడా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సుమారు ఏడు కోట్ల రూపాయల కుంభకోణం చేసిన ఏ ఒక్కరిని కూడా వదిలిపెట్టకుండా వారిని శిక్షించి ఆ డబ్బులను రికవరీ చేయవలసిందిగా చూడాలని అదేవిధంగా దీనిలో కొంతమంది అధికార పార్టీ నాయకులకు, ఎమ్మెల్యే అండదండలుగా ఉంటూ ఈ కేసును నీరుగారుస్తున్నారని మా యొక్క అనుమానం ఉన్నది ,కావున దీని వెనుక ఉన్న ఏ ఒక్కరిని కూడా ఉపేక్షించవద్దని అన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**భువనగిరి మే 1 (విజన్ ఆంధ్ర);**




రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి గ్రామపంచాయతీ కార్మికులు వారి సమస్యలు గుర్తుకు రావట్లేదా? అని తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు దాసరి పాండు అన్నారు .సిఐటియు ఆధ్వర్యంలో భువనగిరి ఎంపీడీవో కార్యాలయం ముం దు పెండింగ్ వేతనాలు చెల్లించాలని , సమస్యలు పరిష్కరించాలని ధర్నా చేసి ఇంచార్జ్ ఎంపీడీవో దయాకర్ కి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు గుర్తు రావడంలేదని, అధికారులు కి వచ్చే ముందు గత ప్రభుత్వం చేతగాని ప్రభుత్వం మీ సమస్యలు పరిష్కారం చేయడం లేదు రెగ్యులర్ గా వేతనం చెల్లించడం లేదు పెరుగుతున్న ధరలకు అనుకూలంగా వేతనాలు పెంచడం లేదు మీ సమస్యలు పరిష్కారం కావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి రావాల్సిందేనని ఎన్నికల కంటే ముందు గ్రామపంచాయతీ కార్మికు లు సమ్మె చేస్తున్న సందర్భంగా టెంట్లువద్దకు వచ్చి అనేక మాయ మాటలు మాట్లాడి, అధికారంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య మంత్రి ,మంత్రులు, ఎమ్మెల్యేలు నేడు గ్రామపంచాయతీ కార్మికులు వారి సమస్యలు కనీసం గురించి రావట్లేదని ఆ సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని మాట్లాడడం జరుగు తున్నది అని ,ప్రభుత్వం తీసుకొస్తున్న అన్ని సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు ఎందుకు గురుతువు రావడం లేదని దీనితో పాటు గ్రామాలను శుభ్రం చేసి సమయానికి ప్రజలను అన్ని రకాల సదుపాయాలు అందించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న గ్రామపంచాయతీ కార్మికుల పట్ల ఎందుకు నీకు నిర్లక్ష్యమని ప్రశ్నించారు .ఇటీవల కాలంలో వేతనాలు పెందుతున్న అని గొప్పలు మాట్లాడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కార్మికులు అంటే గ్రామ పంచాయతీ కార్మికులు కాదా, నీ దృష్టిలో పారిశ్రామిక కార్మికులకు జీతాలు పెంచుతున్నామని చెబుతూ శాస్త్రీయంగా పెంచకుండా ఉన్న జీతం తగ్గించింది అని,కనీసం గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలను కూడా పెంచకుండా మోసపూరిత మాటలు మాట్లాడడం సరైనది కాదని ,చిత్తశు ద్ధితో ఇప్పటికైనా ఏళ్ల తరబడిగా పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు పెరుగుతున్న ధరల కనుకూలంగా వేతనాలు పెంచాలని , రెగ్యులర్ గా వేతనాలు చెల్లించాలని ,బకాయిగా ఉన్న వేతనాలు ఇవ్వాలని రిజిస్ట్రేషన్ కాని కార్మికుల పేర్లు నమోదు చేసుకోవాలని, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పిం చాలని , అధికారులు వేధింపులు ఆపాలని కార్మిక చట్టాలు కార్మికులకు పనిముట్లు, సబ్బులు ,నూనెలు ఇవ్వాలని కార్మిక చట్టాలు అమలు చేసి ఈఎస్ఐ పీఎఫ్ గ్రా డ్యూటీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు బొల్లేపల్లి స్వామి నాయకులు శంకర్, ఐలయ్య ,సత్తయ్య, సంజీవ ,తదితరులు పాల్గొన్నారు.

## 60 ఫీట్ల రోడ్డును 30 ఫీట్ల రోడ్డుగా మార్చాలి

**భువనగిరి మే 1 (విజన్ ఆంధ్ర):**



భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని నల్లగొండ రోడ్ నుండి హైదరాబాద్ రోడ్ వరకు 60 ఫీట్స్ నుండి 30ఫీట్స్ కుదించాలి అని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి మాజీ మార్కెట్ కమిటీ రాష్ట్ర బీసీ నాయకులు ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనేకమంది పేద ప్రజల ఇల్లు నష్టం జరుగుతుందని, అందుకు 60 ఫీట్ల రోడ్డును 30 ఫీట్లకు కుదించాలని కోరారు. కార్య క్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బెండేలాల్‌రాజ్, పాల్గొన్నారు.

## ఇంటి అన్నగా మేనమామగా అండగా ఉంటా

**భువనగిరి, మే 1(విజన్ ఆంధ్ర):**



నిరుపేద కుటుంబుకురాలైన మౌనికకు అన్నగా మేనమామ గా ఉంటూ ధైర్యం ఇస్తానని సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్ తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని జేతురం తండా గ్రామపం చాయతీ పరిధిలో లకావత్ మౌనిక నూతన ఇందిరమ్మ ఇల్లుని ప్రారంభిం చిన సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్. ఈ కార్యక్రమంలో మౌనిక మాట్లాడుతూ చిన్నతనంలోనే భర్తను కోల్పోయిన నాకు పూరి గుడిసెలో ఉంటుందన్న నేను ఇందిరమ్మ రాజ్యంలో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం నాకు ఒక ఆత్మ అభిమానాన్ని, ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన ప్రభుత్వానికి మరియు ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలన్న కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలి పారు., సర్పంచ్ సంతోష్ నాయక్ మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం లో బీర్ల ఐలయ్య ఇందిరమ్మ ఇల్లు విషయంలో అర్హులైన నిరుపేద కుటుంబానికి చెందిన వాళ్లకు అందించి తనే స్వయంగా ఇంటి అన్నగా మేనమామగా అండగా ఉంటూ, పేదవారైన వారికి సిమెంటు సీకులు తన సొంత నిధులు ఇవ్వడం జరిగింది అని తెలిపారు. ఇది హర్షించదగ్గ విషయం బీర్లా ఐలన్న కి ఆలేరు నియోజకవర్గం రుణపడి ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సక్కుబాయి, పంచాయతీ సెక్రెటరీ అహ్మద్, వార్డు సభ్యులు బదృ నాయక్, బద్రి నాయక్ విజయ, బాలు నాయక్, సుర నాయక్, తండ ప్రజలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస్ పథకంపై ముఖ్యమంత్రి స్పష్టమైన హామీ ఇవ్వాలి

**భువనగిరి, మే 1 (విజన్ ఆంధ్ర):**




జూన్ రెండున తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాస్ పథకాన్ని పగడ్బందీగా చేస్తామని హామీ ఇచ్చి యూత్ డిక్లరేషన్ పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేసిందని జూన్ రెండున తెలంగాణ అవతరణ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రాజీవ్ యువ వికాస్ పథకంపై స్పష్టమైన వైఖరి ఇవ్వాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కమిటీ సభ్యులు బండారు శ్రవణ్ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీవ్ వికాస్ పథకాన్ని పగడ్బందీగా అమలుచేసి నిరుద్యోగ యువతకు ఉపాధి రుణాలు అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది అని ,ఇప్పటికే అనేక మంది యువ త రాజీవ్ యువ వికాస్ పథకంలో దరఖాస్తు చేసుకొని ప్రభుత్వం నుండి ఎలాంటి ఉపాధి లేకుండా ఉన్నారని అన్నారు. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి 4016లు ఏటా రెండు లక్షల ఉద్యోగాలు అమరులైన తెలంగాణ అమరవీరులకు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం అనేక రకాల హామీలు ఇచ్చి నిరుద్యోగ యువతను మోసం చేసిందని వారన్నారు.. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాజు యువ వికాస్ పథకాన్ని స్పష్టంగా అమలు చేసే విధంగా హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీరితోపాటు జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో అనేక పరిశ్రమలు ఉన్నాయని ,స్థానికంగా స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా దూర దేశాల నుండి వలస కార్మికులను తీసుకువచ్చి పనిచేస్తూ చాలీచాలని వేతనాలు ఇస్తూ వెట్టిచాకిరి చేపిస్తున్నారని వారు అన్నారు. స్థానిక యువతకు స్థానిక పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. వీరితో పాటు సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు రత్నం శ్రీకాంత్, సుందరయ్య, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన సర్పంచ్

**వలిగొండ, జూన్ 1 (విజన్ ఆంధ్ర )**



మండల పరిధిలోని వేములకొండ గ్రామానికి చెందిన కాడిగల్ల లింగయ్య కు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు పూర్తి కావడంతో సోమవారం స్థానిక సర్పచ్ ఏర్పుల వెంకటేశం ఇల్లు గృహ ప్రవేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అనంతరం లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు గ్రామంలోని నిరుపేదలకు సొంత ఇల్లు ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ రసూల్ పిఏసిఎస్ డైరెక్టర్ గన్నెబోయిన నర్సింహ ఉపసర్పంచ్ అంబటి సాయికుమార్ వార్డు సభ్యులు కాడిగల్ల రామనర్సింహ, పులిపలుపుల అండాలు మల్లేశం,అంబటి గిరి,ఇంజమూరి శ్రీను,బత్తుల సువర్ణ మల్లేశం నాయకులు పులిపలుపుల రాములు,చెక్క సత్తయ్య,ఏనుగుల నర్సింహ,కాడిగల్ల లింగయ్య,రమేష్, ఏర్పుల యాదయ్య,జంగం రాములు,మంటిపెల్లి భిక్షం,శంకరయ్య, ఇంజమూరి ఆంజనేయులు,పట్టేడి జగన్ పంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న సర్పంచ్

**ఆత్మకూర్(ఎం), జూన్ 1 (విజన్ ఆంధ్ర)**



పల్లెర్ల గ్రామానికి చెందిన లోడి లక్ష్మమ్మ ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశం కార్యక్రమం లో పాల్గొన్న సర్పంచ్ తండ మంజుల నర్సింహా గౌడ్ మాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా రిబ్బన్ కట్ చేసి నూతన గృహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు..లబ్ధిదారులు లక్ష్మమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ కుక్ పోస్ట్ కొరకు దరఖాస్తు చేసుకోండి

**దామరచర్ల, జూన్ 1 ( విజన్ ఆంధ్ర )**

మండలం పరిధిలోని బొత్తలపాలెం మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్ నందు ఖాళీగా ఉన్న అసిస్టెంట్ కుక్ పోస్ట్ భర్తీకి దరఖాస్తు లను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి సైదానాయక్ సోమవారం ఒక ప్రకటన లో కోరారు. పరిసర ప్రాంతాలలోని ఏడవ తరగతి ఉత్తీర్ణత సాధించిన మహిళా అభ్యర్థులు ఇందుకు అర్హులని చెప్పారు. ఆసక్తి గల వారు బయోడేటా ఫామ్ ను నింపి , ఏడవ తరగతి మార్క్స్ సీట్ తోపాటు స్టడీ కండక్ట్ సర్టిఫికెట్ జతపరిచి ఈ నెల 02 నుండి 04 వరకు దామరచర్ల మానవ వనరుల కేంద్రం నందు సమర్పించాలని అన్నారు.

## మంచి నీటి సమస్యకు పరిష్కారం.. ఎన్నికల హామీని నెరవేర్చిన సర్పంచ్

**నాగార్జునసాగర్ , జూన్01(విజన్ ఆంధ్ర):**



ఎన్నికల్లో హామీలిచ్చి మరిచిపోవడం చూస్తాం.కానీ ఈ సర్పంచ్ గ్రామంలో నెలకొన్న తాగునీటి సస్యను తాను గెలిచిన వెంటనే పరిష్కరిస్తానని ప్రజలకు ఇచ్చిన హామీని 6 నెలలల్లో పరిష్కరించి ప్రజల చేత మన్ననలు పొందారు. పెద్దవూర మండలం కోమటి కుంట తండ గ్రామపంచాయతీ సర్పంచ్ రమావత్ బాబీ-హరియ నాయక్ కోమటి కుంట గ్రామంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి కొత్త బోరు వేయించి కొత్త మోటర్ వేసి గ్రామ ప్రజలకు త్రాగు నీరు అందించారు.ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బాబీ-హరియ నాయక్ తాను గెలిస్తే మంచి నీటి సమస్య పరిష్కరిస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు.ఇచ్చిన హామీ మేరకు సురక్షితమైన మంచినీటిని గ్రామ ప్రజలకు అందించి ప్రజల చేత శభాష్ అని అనిపించుకున్నారు.ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజల మద్దతుతో గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి తన శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రమావత్ మునిలాల్ నాయక్,బాణవత్ హార్జ నాయక్,వార్డ్ నెంబర్ శ్రీను నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు నాను బావోజి,లాలోజి,సర్దార్,చందు, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వి.ఓ.ఏపై అక్రమ వసూళ్ల ఆరోపణలు

### తొలగించి రికవరీ చేయాలని మహిళా సంఘాల ఫిర్యాదు

**చింతపల్లి, జూన్ 1 (విజన్ ఆంధ్ర):**



చింతపల్లి మండలం పి.కె. మల్లేపల్లి గ్రామ వి.ఓ.ఏ గనిపల్లి మాధవిపై శ్రీనిధి, బ్యాంకు రుణాల పేరుతో అక్రమ వసూళ్లు, ఫోర్జరీ సంతకాలు చేసినట్లు ఆరోపిస్తూ గ్రామ మహిళా సంఘాల సభ్యులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఆమెను తక్షణమే విధుల నుంచి తొలగించి, వసూలు చేసిన సొమ్మును రికవరీ చేసి, కొత్త వి.ఓ.ఏను నియమించాలని డిమాండ్ చేశారు.గ్రామ కమిటీల ఆధ్వర్యంలో ఈ నెల 18న నిర్వహించిన విచారణలో వి.ఓ.ఏపై వచ్చిన ఆరోపణలు నిరూపితమయ్యాయని, దీంతో మహిళా సంఘాల సభ్యులు, లీడర్లు ఏకగ్రీవంగా ఆమెను విధుల నుంచి తొలగించాలని తీర్మానించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.అక్రమాలపై పలు ఆరోపణలుశ్రీనిధి రుణాలు పూర్తిగా చెల్లించినప్పటికీ సభ్యుల వద్ద నుంచి అదనం గా రుణాల మంజూరుకు లక్ష రూపాయలకు రూ.1,000 నుంచి రూ.5,000 వరకు కమిషన్ తీసుకున్నట్లు ఆరోపణలు.బ్యాంకు రుణాల కోసం ఒక్కో సంఘం నుంచి రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు వసూలు చేసినట్లు సభ్యులు తెలిపారు.నాలుగేళ్ల క్రితం మరణించిన సభ్యురాలి పేరుతో రుణాలు తీసుకొని, కొత్త సభ్యుల నుంచి రూ.10 వేల వరకు వసూలు చేసినట్లు ఆరోపించారు.జైశ్రీరామ్ సంఘ సభ్యుల నుంచి రూ.5,500 వసూలు చేసి రశీదు ఇవ్వకపోవడంతో పాటు ఎటువంటి ఖాతాలోనూ జమ చేయలేదని పేర్కొన్నారు.వరలక్ష్మి సంఘంలో సంఘ తీర్మానం లేకుండానే శ్రీనిధి రుణం తీసుకున్నట్లు ఆరోపించారు.సంఘ అధ్యక్షురాలు, ఉపాధ్యక్షురాలి సంతకాలను ఫోర్జరీ చేసి నగదు బదిలీలకు పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.మహిళా సంఘాల సభ్యులు, లీడర్లతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు.డి.ఎం.జి, సి.సి, ఎ.పి.ఎం తదితర అధికారుల సమక్షంలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు. ఈ నెల 23న ప్రాజెక్టు డైరెక్టర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు వి.ఓ.ఏ వద్ద ఉన్న రికార్డులు, రిజిస్టర్లు స్వాధీనం చేసుకోలేదని వాపోయారు. ఆరోపణలు ఎదుర్కొంటున్నప్పటికీ ఆమె మండల స్థాయి సమావేశాలకు హాజరవుతున్నట్లు తెలిపారు.ఆరోపణలు రుజువైనందున గనిపల్లి మాధవిని వి.ఓ.ఏ విధుల నుంచి తొలగించి, అక్రమంగా వసూలు చేసిన మొత్తాన్ని రికవరీ చేసి, ఆమె స్థానంలో కొత్త వి.ఓ.ఏను నియమించాలని మహిళా సంఘాల సభ్యులు జిల్లా కలెక్టర్‌ను కోరారు.

## ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన సర్పంచ్

**నాగార్జున సాగర్, జూన్ 01(విజన్ ఆంధ్ర):**



పెద్దవూర మండల కేంద్రంలోని కోమటికుంట తండ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవంలో సర్పంచ్ రమావత్.బాబీ-హరియ నాయక్ పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ బాబీ-హరియ నాయక్ ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారురాలు రమావత్.శైలజ-రవికుమార్, రమావత్.చంప్లి-పూల్య,రమావత్.విజయ-అశోక్,రమావత్.ఛాడి-సర్దార్,మూడవత్.లక్ష్మి-శ్రీను లను అభినందిస్తూ సంతోషం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు వాస్తవ రూపం దాలుస్తున్నాయన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాగార్జున సాగర్ నియోజకవర్గం కోమటికుంట తండ గ్రామపంచాయతీ కి ఒక్క డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కూడా మంజూరు కాలేదని గుర్తు చేశారు.అయితే ఇప్పుడు మన గ్రామపంచాయతీ కి మొదటి విడతలో 22 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని,కొన్ని నిర్మాణాలు పూర్తి చేసుకొని గృహప్రవేశం జరుగుతుండగా మరికొన్ని వివిధ నిర్మాణ దశల్లో ఉన్నట్లు తెలిపారు.పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి,నాగార్జున సాగర్ శాసనసభ్యులు కూందురు జయవీర్ రెడ్డి నాయకత్వంలోని సాధ్యమైందని అన్నారు.నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నదని చెప్పారు.కోమటికుంట తండ గ్రామపంచాయతీలోని అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తానని సర్పంచ్ తెలిపారు. గ్రామపంచాయతీలోని ఒక్క పూరి గుడిసె కూడా లేకుండా ప్రతీ ఒక్కరికీ పక్కా ఇళ్ళు నిర్మించి ఇవ్వాలన్నదే తన ఆశయం అని సర్పంచ్ బాబీ-హరియ నాయక్ పునరుద్ఘాటించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో కృషి చేస్తున్న ప్రభుత్వ అధికారులు,గ్రామ పంచాయతీ కార్యదర్శులు,హౌసింగ్ శాఖ అధికారులు అందరికీ సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మునిలాల్ నాయక్, హార్జ నాయక్, మాజీ సర్పంచ్ బిచ్చు నాయక్,మాజీ సర్పంచ్ శంకర్ నాయక్,బాలాజీ నాయక్, వార్డ్ నెంబర్లు శ్రీను, మోతిలాల్, బాబు, నరియ నాయక్, గ్రామ పెద్దలు కేశ్య, నాను బావుజీ, సర్దార్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలను కట్టడి చేయాలంటూ కలెక్టర్ కు ఫిర్యాదు

**మిర్యాలగూడ, జూన్ 01,( విజన్ ఆంధ్ర ):**



మిర్యాలగూడ పట్టణంలో విద్యాశాఖ అనుమతి లేకుండా పుట్టగొడుగుల్లా రోజుకు ఒక ప్రైవేటు పాఠశాల పుట్టుకొస్తున్నా విద్యాశాఖ అధికారులు నిద్రావస్థలో ఉండటం పై బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సోమవారం నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో విద్యాశాఖ పరిమిషన్ లేకుండా అనేక ప్రైవేటు పాఠశాలలు నడుస్తున్నప్పటికీ,విద్యా శాఖ అధికారులు పట్టించుకోకుండా ప్రైవేటు పాఠశాలలకు వత్తాసు పలకడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. సమ్మర్ హాలిడేస్ లలో కార్పొరేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా ప్రచారాలు చేస్తున్నాయని ఆరోపించారు. కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలలు డేస్కాలర్ విద్యార్థులకు సంవత్సరానికి లక్ష రూపాయలు వసూలు చేస్తుంటే విద్యాశాఖ అధికారులు నిద్ర మత్తులో ఉండటం సిగ్గుచేటు అన్నారు. తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించి కార్పొరేట్ పాఠశాలల్లో అక్రమ ఫీజుల వసూలను అరికట్టాలని, విద్యాశాఖ పర్మిషన్ లేకుండా నడుస్తున్న ప్రైవేటు పాఠశాలలను తక్షణమే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో దళిత సంఘం నాయకులు బైరం లక్ష్మీనారాయణ, బీసీ సంఘం నాయకులు ఆవుల రామన్న, సైదులు, రాజశేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అవంతిపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి మాకొద్దంటూ కలెక్టర్‌కు ఫిర్యాదు

**మిర్యాలగూడ, జూన్ 01,( విజన్ ఆంధ్ర ):**



మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామంలో గతంలో పంచాయతీ కార్యదర్శి గా పనిచేసి అనేక అవినీతి అక్రమాలకు పాల్పడి, తిరిగి అవంతిపురం కి కార్యదర్శిగా వచ్చిన సోమిడి గాయత్రి పై విచారణ జరిపి చర్యలు చేపట్టాలంటూ సోమవారం అవంతిపురం గ్రామస్తులు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ గతంలో పంచాయతీ కార్యదర్శి గా పనిచేసిన గాయత్రి పనులు చేయకుండానే బిల్లులు పెట్టి 78 లక్షల పంచాయతీ నిధులు పక్కదారి పట్టించింది అన్నారు. ఇంటి పన్నులు వసూలుచేసి నకిలీ రశీదులు ఇచ్చి పంచాయతీకి రావలసిన ఇంటి పన్నులను స్వాహా చేసిందన్నారు. పంచాయతీ పరిధిలో అక్రమ లేఔట్లకు నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇచ్చి, ప్రభుత్వానికి రావలసిన ఆదాయానికి గండి కొట్టిందన్నారు. ప్రభుత్వ భూముల్లో ఏర్పాటు చేసుకున్న ఇళ్లకు ఇంటి నెంబర్లు ఇచ్చి, రివిజన్ రిజిస్టర్ లో నమోదు చేయడమే కాక, అసలు ఇల్లే లేని ఖాళీ స్థలాలకు ఇల్లు ఉన్నట్లుగా ధ్రువీకరణలు చేస్తూ ఒక్కొక్క ఇంటి నుండి 60 నుంచి 90 వేల రూపాయలు స్వీకరిస్తూ అక్రమ రిజిస్ట్రేషన్లకు తన వంతు సహకారం అందించిందని ఆరోపించారు. గ్రామపంచాయతీకి సంబంధించిన ట్రాక్టర్, ట్రాలీ, వాటర్ ట్యాంకులకు ఆర్ టి ఓ రిజిస్ట్రేషన్ చేయించకుండానే 1.45 లక్షల రూపాయలు డ్రా చేసుకొని తన సొంత అకౌంట్లో వేసుకున్నట్లుగా ఆరోపించారు. గతంలో ఈ ఆరోపణలపై అధికారులకు ఫిర్యాదు చేయగా, అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరుపకుండానే బదిలీ చేశారని, తిరిగి మూడు సంవత్సరాలకు పైగా పనిచేసిన అవంతిపురం గ్రామానికి గ్రామ కార్యదర్శిగా నియమించారని అన్నారు. అవంతిపురం లో అక్రమ రాబడి కి అలవాటుపడ్డ పంచాయతీ కార్యదర్శి తన అక్రమాలను కొనసాగించేందుకు కొందరు అధికారుల అండతో తిరిగి అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న గ్రామానికి కార్యదర్శిగా రావడం వ్యవస్థలో లోపాలను బహిర్గతం చేస్తుందని అన్నారు. కార్యదర్శి అక్రమాలపై పూర్తిస్థాయి విచారణ జరిపి శాఖ పరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దాసరి కుమార్ తదితరులు ఉన్నారు.

## పిడమర్తి నాగరాజును ప్రభుత్వం ఆదుకోవాలి

**మిర్యాలగూడ, జూన్ 01 ( విజన్ ఆంధ్ర ):**



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలకు తెగించి పోరాడి, రెండు కాళ్లు, ఒక చేయి కోల్పోయిన మలిదశ ఉద్యమకారుడు పిడమర్తి నాగరాజు కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని తెలంగాణ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు, బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్ డిమాండ్ చేశారు.సోమవారం మిర్యాలగూడకు వచ్చిన సందర్భంగా పిడమర్తి నాగరాజు కుటుంబాన్ని పరామర్శించారు. మారం శ్రీనివాస్, బీసీ జేఏసీ కో-కన్వీనర్ చేగోండి మురళీ యాదవ్, మారం సుభాషిని లు కలిసి పిడమర్తి నాగరాజును శాలువాతో సత్కరించి, మెమెంటో అందజేశారు. అలాగే పిడమర్తి నాగరాజు కుటుంబానికి మారం సుభాషిని శ్రీనివాస్ వ్యక్తిగతంగా కొంత ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా మారం శ్రీనివాస్, చేగోండి మురళి యాదవ్ లు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ కోసం తన ప్రాణాలను లెక్కచేయకుండా రైలు కిందపడి ఆత్మ బలిదానం చేసేందుకు ప్రయత్నించి అవయవాలు కోల్పోయిన పిడమర్తి నాగరాజు కుటుంబం నేడు దీనమైన పరిస్థితిలో ఉందన్నారు. నాగరాజు తండ్రి ధర్మయ్య పక్షవాతంతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం నాగరాజుకు కొంత ఆర్థిక సాయం చేసింది.నేటి తెలంగాణ ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆ కుటుంబానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందజేయాలని, ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## ఎంజీయూలో అక్రమ నియామకాలు వెంటనే రద్దు చేయాలి

**నార్కట్ పల్లి, జూన్ 01(విజన్ ఆంధ్ర ):**



మండలం పరిధిలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం (ఎంజీయూ)లో ఇటీవల చేపట్టిన అవుట్సోర్సింగ్ నియామకాలలో భారీ అవినీతి, అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ యూనివర్సిటీ విద్యార్థులు, నిరుద్యోగులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ ఎంజీయూ యూనివర్సిటీ అధ్యక్షుడు వాడపల్లి నవీన్ మాట్లాడుతూ, గత నెల నిర్వహించిన నియామకాల్లో పారదర్శకత పూర్తిగా లోపించిందని రోస్టర్ రిజర్వేషన్ ఎంప్లాయిమెంట్ తదితరి అంశాలన్నీ కూడా తుంగలోకి తొక్కారని ఆరోపించారు.అక్రమ నియామకాలపై యూనివర్సిటీ అధికారులకు, జిల్లా కలెక్టర్‌కు, ఉన్నత విద్యా మండలికి పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు.నియామక ప్రక్రియలో సంబంధిత ఏజెన్సీ నిరుద్యోగుల నుంచి రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు వసూలు చేసి, డబ్బులు చెల్లించిన వారికి ఉద్యోగాలు కట్టబెట్టిందని ఆరోపించారు. ఉన్నత విద్యార్హతలు, ప్రతిభ కలిగిన అభ్యర్థులను కనీసం ఇంటర్వ్యూలకు పిలవకపోవడం, అర్హత పరీక్షలు నిర్వహించకపోవడం, దరఖాస్తుదారులకు అక్‌నాలెడ్జ్‌మెంట్‌లు కూడా ఇవ్వకపోవడం వంటి తీవ్రమైన అవకతవకలు జరిగాయని పేర్కొన్నారు.అక్రమ నియామకాలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని సంబంధిత ఏజెన్సీని బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలని, ఇప్పటికే భర్తీ చేసిన ఉద్యోగాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఉన్నత స్థాయి కమిటీతో సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన యూనివర్సిటీ అధికారులు మరియు సంబంధిత ఏజెన్సీపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకుడు అనుముల సురేష్, నిరుద్యోగులు సంపత్, వెంకట్, అజయ్, విక్రాంత్ పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**మునుగోడు జూన్ 01(విజన్ ఆంధ్ర)**



మునుగోడు మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 59వ జన్మదిన వేడుకలు నియోజకవర్గ ప్రజల మధ్యన కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నిర్వహించారు, అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో తన సతీమణి లక్ష్మితో కలిసి మొక్కలు నాటారు,59 మొక్కలను ప్రజలతో కలిసి నాటారు, హాల్లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్తాన్ని డొనేట్ చేస్తున్న యువకుల్ని ప్రోత్సహించారు,జన్మదినం సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వేద పండితులు రాజగోపాల్ రెడ్డికి దంపతులకు వేద ఆశీర్వచనం చేసి ఆశీర్వదించారు, ఎమ్మెల్యే సతీమణి లక్ష్మి,కుమారుడు సంకీర్త్ రెడ్డి, కోడలు తరుణ్య, మనమరాలు వాన్య తో పాటు కుటుంబ సభ్యులు బంధువులతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు, జన్మదిన శుభాకాంక్షలు తెలపడానికి మనగోడు నియోజకవర్గ ముఖ్య నాయకులతో పాటు అన్ని గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు, అధికారులు పోలీసులతో పాటు కాంగ్రెస్ ముఖ్య నాయకులు వచ్చి శుభాకాంక్షలు తెలిపారు,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకుని ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ.బొకేలు శాలువాలు తీసుకురావద్దు వీలైతే పేద విద్యార్థులకు ఉపయోగపడే విధంగా నోట్ బుక్స్ పెన్నులు తీసుకురావాలని ఇచ్చిన పిలుపు నందుకుని చాలా మంది పెన్నులు నోట్ బుక్స్ ప్రెసెంట్ చేశారు, తన 59 వ జన్మదిన వేడుకలు నియోజకవర్గ ప్రజల మధ్య కుటుంబ సభ్యులతో కలిసి గడుపుకోవడం సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో.నాయకులు, అధికారులు,కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

## మత్స్య సహకార సంఘం అభివృద్ధికి తమను గెలిపించాలి

**అనంతగిరి,జూన్ 02 (విజన్ ఆంధ్ర):**



అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కోదాడ పెద్ద చెరువు మత్స్య సహకార సంఘం తరపున పోటీ చేస్తున్న డైరెక్టర్ అభ్యర్థులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శీలం నాగేంద్రబాబు (బెలూన్ గుర్తు), గుండ్లపల్లి రామారావు (గ్లాస్ గుర్తు), కందరబోయిన వేలాద్రి (కప్పు సాసర్ గుర్తు), ఐతనబోయిన వెంకన్న (బ్యాట్ గుర్తు), పిట్టల రాముడు (కుండ గుర్తు), రెడ్డబోయిన ఉపేందర్ (రంపం గుర్తు), శీలం లక్ష్మయ్య (బుట్ట గుర్తు), వేముల గోపి (ట్యాప్ గుర్తు) మాట్లా డుతూ సొసైటీ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మత్స్య కారుల సంక్షేమం, సభ్యుల సమస్యల పరిష్కారం, చెరువుల అభివృద్ధి, ప్రభుత్వ పథకాల అమలుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. తమను భారీ మెజార్టీతో గెలిపించి అవకాశం కల్పించాలని సభ్యులను కోరారు. ఈ సమావే శానికి ముఖ్య అతిథిగా ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకుడు గుండ్లపల్లి శ్రీను హాజరై మాట్లాడుతూ, మత్స్యకారుల హక్కుల పరిరక్షణకు కట్టుబడి పనిచేసే అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. సొసైటీ బలోపేతం అయితే సభ్యుల కుటుంబాల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని అన్నారు. ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించి సంఘం అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు సంఘం నాయకులు, మత్స్యకార సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఉద్యోగుల ధర్నా

**బీబీనగర్, జూన్ 1 (విజన్ ఆంధ్ర):**



బీబీనగర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ ఒ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. పెండింగ్ వేతనాల చెల్లింపు, కనీస వేతనం ?26 వేల అమలు, మల్టీ పర్పస్ విధానం రద్దు, కారోబార్‌లు--బిల్ కలెక్టర్లకు సహాయ కార్యదర్శి హోదా, పీఎఫ్--ఈఎస్ఐ సదుపాయాలు, ఇన్‌సర్వీస్‌లో మరణించిన సిబ్బంది కుటుంబాలకు ఉద్యోగావకాశం కల్పించడం తదితర డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి వినతిపత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు సుధాకర్, రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, మండల అధ్యక్షుడు నాంపల్లి భాస్కర్, సీఐటీయూ మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్, మహిళా కన్వీనర్ బండారు శ్రావణ్‌తో పాటు పలువురు నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ఘనంగా ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదిన వేడుకలు

**నార్కట్ పల్లి, జూన్ 01 (విజన్ ఆంధ్ర ):**



తెలంగాణ ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదిన వేడుకలను నియోజక వర్గ ప్రజలు, అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం మండలంలోని ఏపీ లింగోటం గ్రామంలో చెర్వుగట్టు మాజీ ధర్మకర్త గడ్డం పశుపతి ఆధ్వర్యంలో కేక్ ను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పశుపతి మాట్లాడుతూ నిరుపేదల పాలిట ఆశాదీపం, ఏ సాయం కొరడానికి ఎమ్మెల్యే ఇంటి గుమ్మం తొక్కి న ప్రతి ఒక్కరికి ఆపన్న హస్తం ఇచ్చిన వీరేశం ప్రజల గుండెల్లో చిరంజీవుగా జీవిస్తడన్ని, ఇలాంటి పుట్టినరోజు వేడుకలను ఇంకెన్నో జరుపుకోవాలని ప్రజలు మనసారా కోరుకుంటున్నారన్నారు.

## ఈటలపై దుష్ప్రచారం దుర్మార్గం

**అనంతగిరి, జూన్ 01 (విజన్ ఆంధ్ర):**



మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ పై జరుగుతున్న దుష్ప్రచారం, అభ్యంతరకర పోస్టర్ల వ్యవహారాన్ని తెలంగాణ ముదిరాజ్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్ తీవ్రంగా ఖండించారు. సోమవారం అనంతగిరి మండలం ఖానాపురంలో ఆయన మాట్లాడుతూ, ఈటల రాజేందర్‌కు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక కొందరు రాజకీయ ప్రత్యర్థులు కుట్రపూరితంగా ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.ప్రజా జీవితంలో నాలుగు దశాబ్దాలుగా ప్రజల కోసం పనిచేస్తున్న నాయకుడి ప్రతిష్ఠను దెబ్బతీయాలనే ఉద్దేశంతోనే ఈ దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. కీలక బాధ్యతలు చేపట్టే అవకాశం ఉన్న ప్రతిసారీ ఇలాంటి ప్రచారాలకు తెరలేపడం వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని పేర్కొన్నారు. తెలంగాణలో భారతీయ జనతా పార్టీ బలోపేతం అవుతుండటాన్ని చూసి భయపడిన కొందరు శక్తులు పార్టీ నాయకుల మధ్య విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.అభ్యంతరకర పోస్టర్లను అతికించిన వారిని నిఘా చిత్రాల ఆధారంగా గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులను కోరారు. అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని, ఇటువంటి కుట్రలను కార్యకర్తలు ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈటల రాజేందర్ ప్రజల కోసం నిరంతరం పోరాడే నాయకుడని, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు కూడా దీనిపై విచారణ జరిపి చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి దుష్ప్రచారాలు ఆయన ప్రజాదరణను ఏమాత్రం తగ్గించలేవని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య సహకార సంఘం మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా శ్రీనునాయక్

**సంస్థాన్ నారాయణపురం జూన్ 1 విజన్ ఆంధ్ర:**



సంస్థాన్ నారాయణపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా శ్రీను నాయక్ఎ న్నికయ్యారు. నారాయణపురం మండలం డాకు తండాకు చెందిన శ్రీనునాయక్ మూడోసారి అధ్యక్షునిగా భాద్యతలు చేపట్టారు.ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య సమక్షంలో నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనునాయక్ మాటాడుతూ తనపై బాధ్యత మరింత పెరిగిందని కార్యకర్తలు,నాయకులను సంయమనం చేస్తూ పార్టీ బలోపేతానికి,కార్యకర్తల సంక్షేమానికి అనునిత్యం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో మరోసారి మండల అధ్యక్షునిగా భాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, డిసిసి మాజీ అధ్యక్షుడు సంజీవరెడ్డి,మునుగోడు ఎన్నికల ఇంచార్జి పబ్బు రాజు, నారాయణపురం సర్పంచ్ విజయలక్ష్మిలింగస్వామి,మాజీ ఎంపీపీ బుజ్జి నాయక్,పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లతో నెరవేరిన పేదవారి సొంతింటి కల

**భూధాన్ పోచంపల్లి జూన్ 2 విజన్ ఆంధ్ర :**



పోచంపల్లి మున్సిపల్ పరిధి లోని 13 వ వార్డులో మద్దూరి హరిణి కృష్ణ ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ శ్రీ తడక వెంకటేశ్వర్లు, పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వం పేదవారికి సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని తీసుకువచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తుందన్నారు వార్డ్ కౌన్సిలర్ సూరేపల్లి రాధిక రమేష్ మరియు కమీషనర్ అంజన్ రెడ్డి వార్డ్ ఆఫీసర్ గీత మేడమ్ పాల్గొన్నారు.

## సబ్సిడీపై జీలుగ విత్తనాలు పంపిణీకి సిద్ధం

**మునగాల, జూన్ 01 (విజన్ ఆంధ్ర):**
మునగాల మండలంలో వానకాలం సీజన్ కు సంబంధించి జీలుగ విత్తనాలు బుధవారం నుండి పంపిణీ చేయుటకు 90 క్వింటాలు సిద్ధంగా ఉన్నాయని మునగాల వ్యవసాయ అధికారి బి. రాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జీలుగ విత్తనాల సబ్సిడీ వివరములు 30 కేజీల జీలుగ విత్తనాల బ్యాగు ధర 50 శాతం సబ్సిడీ పోను, రైతు 2452.50 రూపాయలు చెల్లించి పొందవచ్చన్నారు. కావలసిన రైతులు భూమి పాస్ బుక్ మరియు ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను మునగాల ప్రాథమిక సహకార సంఘంనందు సమర్పించి పొందాలని ఆయన తెలిపారు.

## ఎమ్మెల్యేకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బత్తుల ఉషయ్య

**నార్కట్ పల్లి, జూన్ 01(విజన్ ఆంధ్ర ):**



మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదినమును పునస్కరించుకొని నార్కెట్పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య పుష్ప గుచ్ఛం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో కాంగ్రెస్ జిల్లా యువజన నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

## మాజీ సర్పంచ్ భాషనపల్లి రాణి మృతి బాధాకరం..

**నూతనకల్, జూన్ 01 (విజన్ ఆంధ్ర)**



మండల పరిధిలోని పెదనెమిల గ్రామ తొలి ఏకగ్రీవ మహిళా సర్పంచిగా బాధ్యతలు చేపట్టి గ్రామ అభివృద్ధికి బలమైన పునాదులు వేసిన మాజీ సర్పంచ్ బాసినపల్లి రాణి అనారోగ్యంతో సోమవారం మృతిచెందగా సర్పంచ్ సురకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి వారి భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘన ఘన నివాళులు అర్పించారు.అనంతరం మాట్లాడుతూ మాజి సర్పంచ్ రాణి మృతి బాధాకరమని, వారు గ్రామానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.మండలంలోని వివిధ పార్టీల నాయకులు వారి భౌతిక గాయానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యాస జనతా రెడ్డి,గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు సురకంటి విజయ్,ఉపసర్పంచ్ వల్లమల్ల నరేష్,బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

## పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వేముల పుట్టినరోజు వేడుకలు

**చిట్యాల, జూన్ 01(విజన్ ఆంధ్ర):**



చిట్యాల పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నకిరేకల్ శాసనసభ్యులు,విప్ వేముల వీరేశం జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుక లలో మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా రమేష్ పాల్గొని జిల్లా నాయకులు పోకల దేవదాస్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య,తో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాం నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ముందువరుసలో నిలబడుతున్న నాయకుడు ఎమ్మెల్యే వేముల అని కొనియాడారు.ఈ కార్యక్రమంలోపలు గ్రామా సర్పంచులు మున్సిపల్ కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## పటేల్ రమేష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సర్వోతం రెడ్డి

**సూర్యాపేట, జూన్ 01:(విజన్ ఆంధ్ర):**



తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి జన్మదిన సందర్భంగా సోమవారం పలువురు కాంగ్రెస్ నాయకులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారి నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోతు భాస్కర్, డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, మున్సిపల్ చైర్పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు పటేల్ రమేష్ రెడ్డికి పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో పటేల్ రమేష్ రెడ్డి కీలక పాత్ర పోషిస్తూ ముందుకు సాగాలని నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా పరస్పరం ఆత్మీయంగా ముచ్చటించుకున్నారు.

## ఘనంగా ప్రభుత్వ విప్ వేముల వీరేశం జన్మదిన వేడుకలు

**చిట్యాల, జూన్ 01 (విజన్ ఆంధ్ర):**



చిట్యాల మండలం బొంగోని చెరువు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం జన్మదిన వేడుకలను గ్రామంలో అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.వేముల వీరేశం మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకుంటూ,ప్రజలకు నిరంతరం సేవ చేయాలని వారు ఆకాంక్షించారు.ఈ సంబరాల్లో గ్రామ సర్పంచ్ కట్ట ఆశయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు కందాటి మహేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ సామిడి సాయి కృష్ణారెడ్డి, వార్డు సభ్యులు గుండమల్ల బిక్షపతి, తీగల శ్రీధర్ రెడ్డి, రాజ్యలక్ష్మి, బండారు పుష్పమ్మ, పాటి అశోక్ రెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సామ వెంకట్ రెడ్డి, యనాల రాంరెడ్డి, యనాల లక్ష్మారెడ్డి మరియు పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ఘనంగా రాజగోపాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**చిట్యాల, జూన్ 01 (విజన్ ఆంధ్ర)**



చిట్యాల మండలంలోని అరెగూడెం గ్రామంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సర్పంచ్ నాగంపల్లి శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు మెంబర్లు కలిసి కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామంలోని ఉపాధి హామీ కూలీలకు అరటి పండ్లు, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్‌కు సిరి ఫౌండేషన్ వినతి

**నడిగూడెం,జూన్ 01 ( విజన్ ఆంధ్ర ):**



ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో రైతుల పొలాల్లో జీవామృతం తయారీ కోసం జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా సిమెంట్ కుండీలు నిర్మించాలని నడిగూడెంకు చెందిన సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మొలుగూరి గోపయ్య (గోపి) కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బి. హరిసింగ్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ గోపయ్య మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయంలో జీవామృతం అత్యంత కీలకమైన ద్రావణమని తెలిపారు. ఇది భూసారాన్ని పెంచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. పంట సాగు సమయంలో జీవామృతాన్ని ఐదు నుంచి ఆరు సార్లు నేలకు అందిస్తే భూసారం మెరుగుపడి, పంట దిగుబడులు పెరిగే అవకాశం ఉంటుందని వివరించారు.రైతుల పొలాల్లో సిమెంట్ కుండీలు ఏర్పాటు చేస్తే జీవామృతంతో పాటు కషాయాలు, ఇతర సేంద్రియ ద్రావణాలను సులభంగా తయారు చేసుకునే వీలుంటుందని తెలిపారు. అందువల్ల ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు ఈ సౌకర్యం కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## రక్తదాన శిబిరం ఏర్పాటు

**చిట్యాల జూన్ 01(విజన్ ఆంధ్ర);**




నకిరేకల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఏనుగు రఘుమా రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పుట్టినరోజు వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మండలం వెలిమినేడు గ్రామ పరిధి లో పిట్టంపల్లి చౌరస్తా వద్ద భారీ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ రక్తదాన శిబిరంలో స్థానిక యువకులు,కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక మంచి ఆశయం కోసం యువత ఇంతలా ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.అలాగే పలువురికి, పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ,సర్పంచ్ కాటం వెంకన్న, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి,నాయకులు నర్రా మోహన్ రెడ్డి,అంతటి నరసింహ,అంతటి సత్తయ్య గౌడ్,అందే రాములు అద్దెల లింగారెడ్డి పాల్గొన్నారు.

## ముగిసిన అమీనాబాద్ అంబేద్కర్ యూత్ క్రికెట్ టోర్నమెంట్

**అనంతగిరి, జూన్ 01(విజన్ ఆంధ్ర):**
మండల పరిధిలోని అమీనా బాద్ గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది.మే నెల 23 నుండి 10 రోజుల పాటు జరిగిన టోర్నమెంట్లో మొదట బహుమతి మంగాపురం తండా,రెండవ బహుమతి బోధలబండా ,తృతీయ బహుమతి కోదాడ,నాల్గవ బహుమతి అంబేద్కర్ యూత్ అమీనాబాద్ గెలుపొందారు.ఉత్కంఠ భరితంగా సాగిన ఈ పోటీల్లో సుమారు 30 టీములు పాల్గొన్నాయి.అనంతరం దాతల చేత బహుమతుల ప్రధానం జరిగింది.ఈ సందర్భంగా అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా ఏర్పాటు చేసిన నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ కు సహకరించిన దాతలకు క్రీడాకారులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చిలకమూడి శ్రీనివాసరావు, పాలవరం సర్పంచ్ మట్టపల్లి నరేష్,గోపతి లక్ష్మణ్, గోపతి నరేష్ సురేష్,బోడపూడి లక్ష్మీనారాయణ, కొండమడుగుల వెంకటేశ్వర్లు, బలుసుపాటి ఉపేందర్, మీసాల లక్ష్మణ్ కొండమడుగుల అశోక్, రామినేని నవీన్, కమిటీ సభ్యులుడి.నరేష్, నిఖిల్,నితిన్, సాయి,అశోక్,రంజిత్, సాయి,రాకేష్,విష్ణు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం కనీస మద్దతు ధరలను ప్రకటించాలి

**నూతనకల్, జూన్ 01 (విజన్ ఆంధ్ర)**

కేంద్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు (ఎం.ఎస్. పి )పేరుతో నామ మాత్రంగా కనీస మద్దతు ధరలను పెంచడాన్ని వ్యతిరేకించాలని అఖిలభారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) నాయకులు దగ్గుల మల్లయ్య అన్నారు.సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్.కె.యం) పిలుపు మేరకు దేశవ్యాప్త నిరసనలో భాగంగా సోమవారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో అఖిలభారత రైతుకూలీ సంఘం ( ఏఐకేఎంఎస్)ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ మద్దతు ధరల ఆర్డర్ ప్రతులను దగ్ధం చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం 2026, 27 సంవత్సరానికి రైతాంగం పండించిన పంటలకు కనీస మద్దతు ధరలను ప్రకటించి ఆ రైతన్నలకి తీవ్రంగా నష్టం చేసే విధంగా పాల్పడిందని,దీనితో రైతులు ఆత్మహత్యలు చేసుకునే విధంగా వ్యవహరిస్తుందని అన్నారు.స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేయకుండా రైతన్న ను విస్మరించిందని పేర్కొన్నారు. వరికి 72 రూపాయలు, మొక్కజొన్నకు పది రూపాయలు,పెసరకు 12 రూపాయలు మద్దతు ధర ప్రకటించడంలోనే వారి పట్ల ఉన్న కపట ప్రేమ అర్థమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి కూలీలకు నష్టం కలిగించే విధంగా తీసుకొచ్చిన నూతన వ్యవసాయ,విద్యుత్తు, జిరాంజి చట్టాలను రద్దు చేయాలని,రైతాంగం లక్షలాది రూపాయలు అప్పులు చేసి పెట్టుబడి పెట్టి పంటలు పండిస్తే కనీస మద్దతు ధర ఎం ఎస్ పి సి2ం50 శాతం




పద్ధతి ప్రకారం ప్రకటించకపోవడం సమగ్ర వ్యవసాయ చట్టాన్ని ఇంత వరకు రూపొందించకపోవడం,సమగ్ర కనీసవేతన చట్టాన్ని అమలు చేయకపోవడం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సిగ్గుపడాల్సిన విషయ మని,వెంటనే రైతాంగ సమస్యలను పరిష్కరించాలని రైతాంగానికి నష్టం కలిగించే నూతన చట్టాలను విరమించుకోవాలని ఖరీఫ్ సీజన్లో రైతాంగానికి ఎరువులు విత్తనాలు సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో (ఏఐకే ఎంఎస్)నాయకులు ఉప్పుల సైదులు,గడ్డం పాపయ్య, పులుసు మహేష్, పులుసు మహేందర్, అంజయ్య,కూసు రాము,ముండ్ల మల్లయ్య, పులుసు వెంకటేష్, కూసు వెంకటయ్య,కూసు జానయ్య పాల్గొన్నారు.

## బాధ్యతల స్వీకరణ

**నూతనకల్, జూన్ 01 (విజన్ ఆంధ్ర)**



మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామపంచాయతీ నూతన కార్యదర్శిగా గడ్డమీది శ్రీనాథ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు.గ్రామ సర్పంచ్ తో పాటు పాలకమండలి సభ్యులు,గ్రామ పెద్దలు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కార్యదర్శికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం గ్రామానికి చెందిన అనంతుల ఉపేందర్ రాధిక దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశానికి హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాదుదుల లింగరాజు యాదవ్,ఉప సర్పంచ్ మంగళపల్లి నారాయణ,మాజీ సర్పంచ్ గుర్రం సత్య నారాయణ, గ్రామ శాఖ అధ్యక్షులు లింగాల రామచంద్రయ్య,పాలక మం డలి సభ్యులు చిర్ర శ్రీనాథ్ గౌడ్, నారగాని యాకస్వామి,కొండ్ర గణేష్ ,గ్రామ పెద్దలు జలగం యాగనందం,పసుల రాములు,పాల్గొన్నారు

# జడ్పీహెచ్ఎస్‌లో ప్రధానోపాధ్యాయుడి నిర్లక్ష్యం

### పేద విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దు.. గ్రామస్తుల ఆవేదన
### విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి

**మునుగోడు, జూన్ 01(విజన్ ఆంధ్ర)**

మునుగోడు మండల పరిధిలోని కొంపెల్లి గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలోప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల నమోదు పెంపు విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం ప్రభుత్వం, విద్యాశాఖ చేపట్టిన కార్యక్రమాలను పాఠశాలలో సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రధానోపాధ్యాయులు విఫలమయ్యారని గ్రామస్తులు ఆరోపించారు. జిల్లా విద్యాశాఖాధికారి, నల్గొండ పాఠశాల విద్యాశాఖ సంచాలకుల ఆదేశాల మేరకు నిర్వహించాల్సిన "స్కూల్ ఎన్‌రిచ్‌మెంట్ వీక్" కార్యక్రమాలు పాఠశాలలో సక్రమంగా నిర్వహించబడలేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు,విద్యార్థుల నమోదు, తల్లిదండ్రుల సమావేశాలు, పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలు, పరిశుభ్రత, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో నిర్లక్ష్యం



చోటుచేసుకుందని పేర్కొన్నారు. గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు, విద్యావంతులు ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలలపై ఆధారపడిన పేద విద్యార్థుల విద్యా హక్కులకు భంగం కలిగే విధంగా వ్యవహరించడం బాధాకరమని అన్నారు, ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుంటే, క్షేత్రస్థాయిలో కొందరు బాధ్యత గల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం

**భువనగిరి, మే 1 (విజన్ ఆంధ్ర):**



విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు..ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.

# రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం:మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో, జూన్1 (విజన్ ఆంధ్ర)**

దేశంలోనే అత్యధికంగా ధాన్యం కొనుగోలులో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని తెలంగాణ పౌర సరఫరాల శాఖ మరియు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతు పండించిన పంటకు ప్రభుత్వం మద్దతు ధర ప్రకటిస్తూ సన్న రకం ధాన్యానికి 500 బోనస్ ఇస్తూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం రైతుల నుంచి మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నామని రాష్ట్ర పౌర సరఫరాల,భారీ నీటి పారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తరుగు పేరుతో రైతులను పీడించవద్దని, మిల్లర్లు క్వింటాకు రెండు కిలోల చొప్పున తరుగు తీయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. అలాంటి అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రంలో గింజ లేకుండా పూర్తిస్థాయిలో కొనుగోలు పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం తిరుమలగిరి తహాశీల్దార్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 354 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అదనపు సాంకేతిక పరికరాలు అందుబాటులో ఉంచి ధాన్యం కొనుగోలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 71 మిల్లులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అనుసం ధానం చేసి ధాన్యాన్ని తరలించినట్లు, అదేవిధంగా 22 మిల్లులకు అదనం గాధాన్యం సేకరించేందుకు ఆదేశించినట్లు తెలిపారు. ఇప్పటివరకు 9.31 కోట్ల మంది రైతులకు 11500 కోట్ల రూపాయలు వారి అకౌంట్లో విడుదల చేశామని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు తలెత్తకుండా గన్ని బ్యాగ్స్, 18లక్షలపైగా అందుబాటులో ఉన్నాయని అన్నారు. రెండు మూడు రోజుల్లో పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు పూర్తవుతుందని అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 8575 కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేసి 64 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేశామని అన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు తడిసిన ధాన్యన్ని కూడా మద్దతు కొనుగోలు చేసి రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చేశామని తెలిపారు. బీహార్, బెంగాల్ రాష్ట్రాలకు చెందిన కూలీలు అక్కడి రాష్ట్రాల్లో ఎన్నికల నేపథ్యంలో కూలీల కొరత కారణంగా సకాలంలో ఎగుమతులు దిగుమతులు కాక కొంతమేరకు జాప్యం జరిగింద`న్నారు. గత ప్రభుత్వ హయాంలో కంటే మెరుగుగా తెలంగాణ రాష్ట్రంలో 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పటైనా కానుండి ప్రతి పంట సీజన్లో.. అత్యధికంగా ధాన్యం కొనుగోలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. అక్కడక్కడ కొన్నిచోట్ల తేలికపాటి అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేశామని, లారీల కొరత ఏర్పడడంతో ధాన్యం రవాణా సరఫరా కోసం పోలీస్ శాఖకు ప్రత్యేక ఆదేశాలు ఇచ్చి ఇసుక ఇతర అవసరాలకు ఉపయోగించే లారీలను ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ప్రత్యేక ఆదేశాలతో మళ్లించినట్లు తెలిపారు. ఇటీవల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధాన్యం కొనుగోళ్ల పై రాద్ధాంతం చేస్తూ రైతుల పట్ల ముసలి కన్నీరు కారుస్తున్నారని, గతంలో వారు చెప్పిన మాట ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉండవో అని కొనుగోలు చేయడం మా ప్రభుత్వ వల్ల కాదని ప్రకటించిన వారే నేడు ప్రజల్లో పబ్బం గడపడం కోసం రైతుల పక్షాన కొట్లాడుతున్నట్లు నటించడం ప్రజలు గమని స్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం కేవలం 51 లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే తెలంగాణ రాష్ట్రం నుండి కొనుగోలు చేస్తుందన్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణతో ధాన్యం కొలుగోలు చేసిన రెండు రోజుల్లో 72



గంటల్లో.మద్దతు ధరతో రైతుల ఖాతా ల్లో డబ్బులు జమ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. భారతదేశంలో యా సంగి వరి పంట ధాన్యం 63% తెలంగాణ నుండి అత్యధికంగా సరఫరా చేసినట్లు తెలిపారు. వరి సాగులో ఉత్పత్తిలో కొనుగోళ్లలో తెలంగాణ రాష్ట్రమే నెంబర్ వన్ గా ఉందని, రాష్ట్రానికి గర్వ కారణమని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అక్కడక్కడ పేరుకుపోయిన ధాన్యాన్ని జూన్ 4 తారీకు నాటికి వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ ను మంత్రి ఆదేశించారు. ఆ దిశగా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో ఆయనతోపాటు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్,రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్,జిల్లా మార్కెటింగ్ శాఖ డైరెక్టర్, పౌరసరఫరాల శాఖ అధికారి మోహన్ బాబు,ఏపీఓ సురేష్,డిఆర్డిఓ సన్యాసయ్య,జిల్లా ఎస్పీ కే నరసింహ,సూర్యాపేట ఆర్డిఓ వేణుమాధవరావు,తహాశీల్దార్ బి. హరిప్రసాద్, ఎంపిడివో లాజర్,ఎపిఎం లక్ష్మీ,కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుడి పాటి నరసయ్య,ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సరోత్తమరెడ్డి,తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ వై.చామంతి-నరేష్, పిఏసిఎస్ చైర్మన్ చంద్రశేఖర్, అధికారులు పాల్గొన్నారు.